



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 2 ఆగస్టు 2025 పేజీలు 10


### బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను
## గౌరవిస్తుంది...



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 1)ః బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను గౌరవిస్తుంది అని కార్తిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు రాష్ట్ర పార్టీ యువ నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి కార్తీక్‌రెడ్డి శుక్రవారం మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్ సమక్షంలో తదితర నాయకులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ పి. శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం సుమన్, ఉపాధ్యక్షులుగా కందాడ ప్రవీణ్, ఏ. తిరుపతి, కార్యదర్శిగా ఎం.శ్రవణ్‌లను మరియు క్రిస్టియానిటి మైనారిటి విభాగం అధ్యక్షుడు కొలువురి జయరామ్ సమక్షంలో విభాగపు ప్రధాన కార్యదర్శిగా బండి శ్యాం సుందర్, ఉపాధ్యక్షులుగా యాలల బెన్ని, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రమోద్, కార్యదర్శిగా ఎం. కృపాకర్, ఉప కార్యదర్శిగా రఘు వంశీ, కోశాధికారిగా శేషనాగ్‌షిండే తదితరులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి పార్టీ పదవులు అప్పచెప్పినందుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు దిశా నిర్దేశం

- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జి మీనాక్షీ నటరాజన్
- స్థానిక సంస్థలో కలిసి కట్టుగా పనిచేయాలని సూచన





పరిగి.మేజర్ న్యూస్ (ఆగస్ట్ 01). జనహిత పాదయాత్ర లో భాగంగా రెండవ రోజు పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుల సమావేశం పరిగి ఎమ్మెల్యే,డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కార్యకర్తలు ఇంటింటికీ ప్రజలకు వివరించాలని అన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు నిస్వార్థంగా, ఆత్మీయంగా,అంకితభావంతో పని చేసిన కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి అసలైన శక్తి. అలాంటి త్యాగస్వరూపులైన కార్యకర్తలను పార్టీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుంది. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. మిగతా 3లో

# బిజెఎంసిలో సమీక్ష సమావేశం



## కమిషనర్ శరత్ చంద్ర



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 0 1) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో శుక్రవారం కమిషనర్ బి. శరత్ చంద్ర అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా సమావేశాన్ని ఏర్పాటు చేశామని కమిషనర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రీవెరైఫికేషన్, నూతన రేషన్ కార్డుల ఎంక్వరీ, చెయుత పెన్షన్ ఫేస్ రికగ్నైజేషన్ ప్రక్రియ, రుతుపవన అత్యవసర బృందం కార్యచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్, జనన మరియు మరణ దృవీకరణ పత్రల జారీ, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, బహిరంగ ప్రకటనల పన్నుల వసూలు మరియు కోర్టు కేసులు, మహిళ సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ ల తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాదన, భువన్ జీయో ట్యాగ్గింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్–అస్సెస్డ్ మరియు అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు వాటి మరమ్మతులు, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారము మొక్కలు నాటుట మరియు సంరక్షణ పై సమీక్షించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి. డి.చంద్రశేఖర్ రెడ్డి, డి ఇ. యాదయ్య , ఏ ఇ.రాజ్ కుమార్, మేనేజర్ టి. పర్వతాలు , ఆర్వో.శివకుమార్ , పి.మహేశ్వర్ , డీజీఎం హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులు, సూపర్ వైజర్లు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ అధికారులు, డీఈవోలు, బీసీలు , డబ్ల్యూ ఐ లు, ఆర్ పి లు ,శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి
- శామీర్‌పేట బాలుర గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ, వనమహొత్సవంలో మొక్కలు నాటి సందేశం
- "విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణపైనా విద్యార్థుల్లో అవగాహన పెంచాలి" -కలెక్టర్ సూచన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, ఆగస్టు 1):రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి గురుకుల విద్యాసంస్థలను స్థాపించి, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తూ సామాజిక న్యాయం లక్ష్యంగా ముందుకు సాగుతోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. మిగతా 3లో

## అక్రమ మైనింగ్‌పై జిల్లా టాస్క్ ఫోర్స్ కొరడా ...

**-ఐదు ట్రాక్టర్లు, రెండు జేసీబీలు సీజ్ -జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 01):జిల్లాలోని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాల్ సింగ్ తండా శివారులో అక్రమ ఎర్ర రాయి తవ్వకాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు మిగతా 3లో

# కురుమల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య



శంకరపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 1) మండలంలో కురుమల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని శంకర్పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని గాజులగూడ, అంతప్ప గూడ, మాసాని గూడ గ్రామాలలో బండమీది వెంకటయ్య ఆధ్వర్యంలో కురుమ సంఘం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. గాజుల గూడా కురుమ సంఘం అధ్యక్షులుగా వై. నర్సింలు, ఉపాధ్యక్షుడిగా కె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కోశాధికారిగా శేఖర్ ను ఎన్నుకున్నారు. అంతప్ప గూడ కురుమ సంఘం అధ్యక్షుడిగా చిలకయ్య, ఉపాధ్యక్షుడిగా అనంతయ్య, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా బిరయ్య ఎన్నికయ్యారు. మాసానిగూడ కురుమ సంఘం అధ్యక్షుడిగ రాములు, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా భార్గవ్ రామ్, కార్యదర్శిగా మల్లేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా రాణించాలని కోరారు. ప్రభుత్వం కురుమల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలిపారు.





మండలంలోని అన్ని గ్రామాలలో కురుమ సంఘాల నూతన కార్యవర్గాలను పూర్తి చేస్తామని అన్నారు. కురుమల అభ్యున్నతి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు మోత్కుపల్లి అశోక్, మాజీ సర్పంచ్ బిరయ్య, నాయకులు సత్తయ్య, లక్ష్మయ్య, కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి : సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ సంధ్య



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 01) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ,మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని సి డి ఎంఏ జాయింట్ డైరెక్టర్ సంధ్య అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలోని ప్రజలకుసీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారి పై విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించిన. అనంతరం రైతువేదిక ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటరు ,అదేవిధంగా అమృత్ వాటర్ పంపిణీ పథకం కింద రూ. 32 కోట్లతో పట్టణంలో నిర్మించబోయే ట్యాంక్ స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించి ,పబ్లిక్





హెల్త్ డి ఈ ఈ యాదయ్య, మెగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, తో పాటు పబ్లిక్ హెల్త్ ఏఈలకు ట్యాంక్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు , సలహాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శంకర్, ప్రభుత్వ ఆసుపత్రి ఎస్ హెచ్ ఓ తిరుపతి రెడ్డి, సిబ్బంది, ఆశ వర్కర్లు, మునిసిపల్ సిబ్బంది, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు , పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదలతో ముందుకు సాగితే సాధించలేనిది ఏది ఉండదు

– అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి




మాడ్గుల, మేజర్న్యూస్ (ఆగస్టు 01): కృషి, పట్టుదలతో ముందుకు సాగితే సాధించలేనిది ఏది ఉండదని, విద్యార్థులంతా చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి అన్నారు. సమాజంలో స్వార్ధచింతన లేని సేవలకు చిరస్థాయి గుర్తింపు ఉంటుందని, ఉన్నంతలో పరులకు సహాయపడాలన్న తపన, సంకల్పం కలిగినవారు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటారని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరమ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాడ్గుల మండల కేంద్రానికి చెందిన ప్రవాస భారతీయుడు డాక్టర్ సూధిని రవీందర్రెడ్డి ఆర్థిక సహకారంతో చెస్బోర్డులు, అదే విధంగా ఎన్ఆర్ఐ సూధిని రవీందర్రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, విద్యాభిమాని మసున విష్ణునేతలు సమకూర్చిన 60వేల రూపాయల విలువైన బూట్లు, టైబెల్ట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సహకారంతో మాడ్గుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వసతుల కల్పన, అధనపు గదుల నిర్మాణానికి 3కోట్లు, మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 2కోట్లు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో వసతుల కల్పన, అదనపు గదులు, అభివృద్ధి పనులకు గాను 2కోట్ల రూపాయల నిధులు మంజూరుచేయించడం జరిగిందని తెలిపారు. అంతేగాకుండ ఉమ్మడి మాడ్గుల గ్రామపంచాయతి పరిధిలోని పెద్దమాడ్గుల, జె.పి నగర్, నర్సాయపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుకు తనవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని సూధిని పద్మారెడ్డి తెలిపారు. మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరమ్ ఆధ్వర్యంలో చెస్బోర్డులు పంపిణీ చేయడం, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రయోజనార్ధం ప్రవాస భారతీయులు డాక్టర్ సూధిని రవీందర్రెడ్డి 40వేల రూపాయలు, మాడ్గులకు చెందిన విద్యాభిమాని మసున విష్ణునేత 20వేల రూపాయలతో సమకూర్చిన బూట్లు, టై బెల్ట్లను సూధిని పద్మారెడ్డి విద్యార్థులకు పంపిణి చేసి దాతలు రవీందర్రెడ్డి, మసున విష్ణునేతలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పాలమూరు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహిపాల్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని మూడు జిల్లాల్లోని 81 మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రయోజనార్ధం 10వేల చెస్ బోర్డులను పంపిణీ చేయడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ భట్టు నర్సిరెడ్డి, పిఆర్టియు ఉపాధ్యాయసంఘం మండల అధ్యక్షులు సుధాకర్, టిఎస్యూటిఎఫ్ ఉపాధ్యాయసంఘం మండల అధ్యక్షులు దేవయ్య, వివిధ జడ్పిహెచ్ఎస్ల ప్రధానోపాధ్యాయులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## చౌదరి గూడెం లో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక మనిషి ఒక్క చెట్టు, అనే నినాదంతో ఏఐఎస్ఎఫ్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:1): మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఒక మనిషి ఒక్క చెట్టు ను నాటాల నే నినాదంతో ఈ రోజు పాఠశాలలోని ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొని మొక్కలను నాటారు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు తోడుపటుపడెల కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రస్తుత కాలంలో కాలుష్యం నుంచి కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒకటి చెట్టును నాటండి, ఆ చెట్టు పరిరక్షణను కూడా మీరే తీసుకోవాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సునీత మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలను విద్యార్థులకు చేయితన్యం పెంపొందించాలని ఈ లాంటి కార్యక్రమాలు చేపట్టి చెట్టును నటడమే కాకుండా దాన్ని పరిరక్షించాలని అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు సుశీల, స్వప్న, శిరీష, బానుచంద్రిక, పార్వతి, వాణి, కల్యాణి, సాయి, శంకర్, కుషాల్, శ్రీనివాస్, నరేందర్ శివ, జకీర్, అల్తబ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటోళ్ల వాడల్లో కోడి ఎట్ల పాయరో నాయనా



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 01) : కోమటోల్ల వాడల్లో కోడి ఎట్లా మాయ మాయరో నాయనా, కోడి ఎట్లా పాయరో నాయనా ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ అన్నారు. బీసీలు 46 శాతం ఉన్నప్పటికీ బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడానికి అన్ని పార్టీలకు ఇష్టం ఉన్నట్లుగా నటిస్తూ మైక్ అందుకొని మాట్లాడుతూ ఉంటే నవ్విపోదురు గాక నాకేమి సిగ్గు అన్నట్లుగా మీరు సభలు పెట్టడానికి సమావేశాలకు సిద్ధమవుతున్న మీకు మొదలు చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ లో 46 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్స్ పొందుపరచండి రో నాయనా లేకుంటే మీ కళ్ళ బొల్లి మాటలు నమ్మడానికి బహుజనులు (బీసీలు )సిద్ధంగా లేరురో నాయనా సిద్ధంగా లేరురో నాయనా అంబేద్కర్ పుణ్యాన అక్షరాలు నేర్చుకొని బహుజనులు చైతన్యమై ఉన్నారు రా నాయనా బీసీలు 46% ఎస్సీలు 17% , ఎస్టిలు 10/శాతం ముస్లింలు 12% ఉన్నారు ఇక మీ నాటకాలు, మీ ఆటలు ,ఇక సాగవురో నాయన రాబోయే రోజుల్లో రాజ్యాధికారం బహుజనులదని గుర్తుంచుకోండి రో నాయనా గుర్తుంచుకోండిరో నాయనా అని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, పూలే అంబేద్కర్ మిషన్ నేషనల్ కోఆర్డినేటర్ ,ఆల్ ఇండియా బహుజన్ సత్తా అధ్యక్షులు చిలకమర్రి నరసింహ అన్నారు.

## పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ని కలిసిన ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 01):పహాడి షరీఫ్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్ రెడ్డి ని శుక్రవారం సామాజిక సం ఘకర్త ఘనాటే రాజు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ప్రత్యేకంగా శ్రీరామ కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఘనంగా మాజీ కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



జల్పల్లి, మేజర్న్యూస్ (ఆగస్టు 01): జల్పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ జన్మదిన వేడుకలు శుక్రవారం అభిమానులు, సన్నిహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకుని కాలనీలో పలుపురు రాజకీయ నాయకులు,అభిమానులు గజమాలతో సన్మానించి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తలకు దిశా నిర్దేశం



మొదటిపేజీ తరువాయి... అంటే, అది కార్యకర్తల కష్టానికే ఫలితం.మేము పొందిన ప్రతి పదవీ, ప్రతి గౌరవం కార్యకర్తల తపనకు, సమర్పణకు, సేవాభావానికి నిదర్శనం.కార్యకర్తలే మా గర్వకారణం, వారి బాధ్యతను మేము ఎప్పటికీ మరిచిపోము.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను కేటాయించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అణగారిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాలకు న్యాయం జరిగేలా చూస్తామని, రాజ్యాంగబద్ధమైన పదవులను వారికిచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.బీసీలకు స్థానికసంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని,ఇచ్చిన హామీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతోనే బిజెపి ప్రభుత్వంపై పోరాటంలో భాగంగా ఆగస్టు 5.6.7 తేదీలలో తెలంగాణ సీఎం సహా మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి "ఛలో ఢిల్లీ" కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి సామాజిక న్యాయాన్ని స్థాపించేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక అభ్యర్థి అన్నట్టుగా భావించి,అందరూ కలిసికట్టుగా శ్రమించాలి.సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి,అఅ న్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే మన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.పార్టీ తరపున మీకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం అని ప్రతి ఒక్క కార్యకర్త గెలవాలి, గెలిపించాలి అని అన్నారు.



**.. గాంధీజీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీ మార్గదర్శకం: మీనాక్షి నటరాజన్**

దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల హక్కుల కోసం, ప్రేమతో, సేవాభావంతో పనిచేస్తుంటే... బీజేపీ మాత్రం విద్వేషం రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తోంది" అని స్పష్టం చేశారు."మహాత్మా గాంధీ గారి సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం.వారి ఆదర్శాలను అనుసరించ డమే నిజమైన దేశసేవ" అని అన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు స్వయంగా చెరకుతో నూలు వడిలి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. 'చరక' ద్వారా స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, స్వయం ఉపాధికి అది చిహ్నమని ఆమె పేర్కొన్నారు.

చరక ఉపయోగించే విధానాన్ని ఎమ్మెల్యే వర్ణిక రెడ్డి గారి ద్వారా మహిళా నాయకురులకు వివరించారు. చెరక వాడకంతో వచ్చే ఆత్మనిర్భరత, సమాజానికి ఉపయోగాలు వివరించారు. చేనేత వస్త్రాలు వాడడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని,స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం దేశ ఆర్థికతకు బలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ,ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధు యాష్కీ , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి




విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుచున్న కలెక్టర్..

మొదటిపేజీ తరువాయి... శుక్రవారం శామీర్‌పేట మండలంలోని మహాత్మాగాంధీ జ్యోతిరావ్ పూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల సిబ్బందిని, వసతి గృహాల నిర్వహణను, మెస్‌అందింపును, తరగతి గదుల పరిస్థితిని పరిశీలించారు.

**విద్యార్థులతో ముఖాముఖి**

ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ – "పాఠశాల దశల నుంచే విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ణయించుకొని, వాటి సాధనకు కృషి చేయాలి. ఎలాంటి అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గకుండా అవే మెట్టు గా ఉపయోగించుకోవాలి. చదువు మానవ జీవితాన్ని మార్చే శక్తిగా మారాలి. విద్యార్థి దశలో వాస్తవికమైన, సానుకూల దృక్పథం పెంపొందితే భవిష్యత్తు మార్మోగుతుంది" అని పేర్కొన్నారు.

**"అంబేద్కర్, అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల్ని ఆదర్శంగా తీసుకోండి"**

డా. బి.ఆర్. అంబేద్కర్, డా. ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావులు విద్యార్థులకు చిరస్మరణీయ ఆదర్శాలని పేర్కొన్న కలెక్టర్ "వారు విద్యను ఆయుధంగా మార్చుకొని ప్రపంచాన్ని మార్చిన నాయకులు. అలాంటి వారిని పాఠశాల దశలోనే ఆదర్శంగా తీసుకోవాలి" అని సూచించారు.

**వనమహోత్సవంలో మొక్కల నాటుడు– పర్యావరణంపై విజ్ఞప్తి**

ఈ సందర్భంగా వనమహోత్సవాన్ని పురస్కరించు కొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ స్వయంగా మొక్కలు నాటి, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. "గ్లోబల్ వార్మింగ్ ప్రభావాల నుండి మానవాళిని రక్షించాలం టే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలి. మొక్కల వల్ల ప్రకృతి సమతుల్యత కాపాడబడుతుంది. భవిష్యత్తు తరాల కోసం పచ్చదనాన్ని పెంపొందిద్దాం" అని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజినీకాంత్, శామీర్‌పేట తహశీల్దార్ యాదగిరి రెడ్డి, మున్సిపల్ ఇఇ కన్నేశ్వర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రూపా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్‌పై జిల్లా టాస్క్ ఫోర్స్ కొరడా

మొదటిపేజీ తరువాయి... శుక్రవారం మెరుపు దాడి చేసి అక్రమంగా తవ్విన ఎర్ర రాయిని కర్ణాటక రాష్ట్రానికి తరలించడానికి సిద్ధంగా ఉన్న ఐదు ట్రాక్టర్లు, తవ్వకాలకు ఉపయోగిస్తున్న రెండు జేసీబీలను జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి, వారిపై పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ...., ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక, రాతి, మట్టి, మరియు ఇతర ఖనిజాలను అక్రమంగా తవ్వడం, తరలించడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. అటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



## కుర్మ సంఘం భవనానికి భూమి పూజ



కుర్మ భవనానికి భూమి పూజ చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01):** వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని బిల్ల దాకలలో సిడిపి(ఎమ్మెల్సీ) నిధులు 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే కుర్మ సంఘం భవనానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... కుర్మ సంఘం భవన నిర్మాణానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పంచాయత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, మాజీ ఎమ్మెల్సీ, కుర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం, గౌర్రె కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందం, కుర్మ సంఘం నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

# ఓపెన్ మ్యాన్‌హోల్స్..

## ప్రమాదపు అంచున మేడ్చల్ వాసులు

- మున్సిపాలిటీ దగ్గరే పట్టించుకోని పరిస్థితి
- ప్రజలు జంకుతూ ప్రయాణం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 1):** మేడ్చల్ పట్టణంలోని వివేకానంద స్టార్చ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్లే ప్రధాన రహదారిపై రెండు మ్యాన్‌హోల్స్ మూతలు లేకుండా తెరుచుకుని ఉన్నాయి. నిత్యం వందలాది మంది ప్రయాణించే ఈ రహదారి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా ఇదే మార్గంలో జడ్పి తదితర కార్యాలయాల వైపు నిత్యం ప్రయాణిస్తున్నారు.ప్రత్యక్షంగా మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉండి కూడా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో చీకట్లో ఈ రహదారిపై ప్రయాణించడం ఓ సవాలుగా మారింది. ఊహించని ప్రమాదాలకు ఇది తావిస్తోంది.

**తక్షణ చర్య తీసుకోవాలి:** మ్యాన్‌హోల్స్ ఓపెన్‌గా ఉండటంతో చిన్నారులు, వృద్ధులు ప్రమాదంలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ మ్యాన్‌హోల్స్‌పై సంరక్షిత మూతలు ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# పస్తులుండి ప్లాట్లు కొన్నాం.. ఇళ్ల నిర్మాణానికి అనుమతివ్వండి

## ▶▶ లాల్‌పహాడ్ రెడ్ హిల్స్ వెంచర్ బాధితుల ఆవేదన ▶▶ షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు01) ః పస్తులుండి ప్లాట్లు కొన్నాం.. అందులో ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని జిల్లేడ్ చౌదరిగూడెం మండలం లాల్‌పహాడ్ రెడ్ హిల్స్ వెంచర్ బాధిలులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట వెంచర్‌లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ 12 ఏళ్ల క్రితం లాల్ పహాడ్‌లో రెడ్ హిల్స్ పేరుతో ఏర్పాటు చేసిన వెంచర్‌లో తాము ప్లాట్లు కొనుగోలు చేశామన్నారు. అయితే కొన్నేళ్ల తర్వాత కొందరు వ్యక్తులు ఆ వెంచర్ భూమి తమదని యంత్రాల ద్వారా ప్లాట్లను చదును చేశారని, వెంటనే ప్లాట్లు కొన్న తాము అడ్డుకున్నామన్నారు. వెంచర్‌ను ఏర్పాటు చేసే సమయంలో ఆ భూమి తమదేనని గుర్తుకు రాని సదరు వ్యక్తులు, నేడు తాము కొనుగోలు చేసిన ప్లాట్లలో ఇళ్లు నిర్మాణం చేస్తుంటే ఇప్పుడు తమ పలుకుబడితో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే కొందరు అధికారులను తమ వైపు తిప్పుకొని ఇళ్ల నిర్మాణానికి అనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కల్పించుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ప్లాట్లు ఉన్న తమకు ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా సొంతింటి కల నెరవేర్చుకునే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని, లేనియెడల తమకు ఆత్మహత్యనే శరణ్యమని అన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ దీక్షలో వెంచర్ బాధితులు మిట్టె బాల్‌రాజ్, వీరయ్య, రమేష్, జంగమ్మ, మల్లమ్మ, వీరమణి, కృష్ణయ్య, నర్సింలు, పుష్పమ్మ, గోపాల్, చంద్రశేఖర్, మహేందర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి

## బీసీ రిజర్వేషన్ కు కేంద్రం సహకరించాలి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01):తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ లకు42 శాతం రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని బీసీ రిజర్వేషన్ కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందజేయాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. జనహిత పాదయాత్రలో భాగంగా రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన కుల గణన హామీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిలబెట్టుకుందని అన్నారు. ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్ళేందుకు జనహితా పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. అట్టడుగు వర్గాల రాజ్యాధికారం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనికే ఎంతో ఉన్నారని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన బీసీ రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణను కేంద్రం కాలు అడ్డుపెట్టకుండా కేంద్ర మంత్రులు బిజెపి నాయకులు కృషి చేయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు వివిధ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ పొందే వృద్ధులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

## జల్ పల్లిలో ఫేస్ రికగ్నిషన్ (ముఖగుర్తింపు) పద్ధతిలో వృద్ధులకు పింఛన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 01):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో ఫేస్ రికగ్నిషన్ (ముఖగుర్తింపు) పద్ధతిలో పింఛన్ పొందుతున్న వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అధికారులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకంలో భాగంగా అర్హులైన వృద్ధులకు ప్రవేశపెట్టిన నూతన ఫేస్ రికగ్నిషన్ (ముఖగుర్తింపు) పద్ధతిలో శ్రీరామ కాలనీలో వృద్ధులు తీసుకుంటున్న పింఛన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకంలో భాగంగా అర్హులైన వృద్ధులకు పింఛన్ పథకాన్ని వేగవంతం చేసిందన్నారు. పింఛన్ పంపిణీలో వేలిముద్రల కారణంగా కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తుండడంతో ప్రభుత్వం నూతన పద్ధతిని అమలు చేసిందన్నారు. బ్యాంక్ ఖాతా లేనివారికి ప్రభుత్వం వేలిముద్రల ద్వారా పింఛన్లు ఇవ్వడంతో, వృద్ధుల వేలిముద్రలు సరిగ్గా పడకపోతే ఆ నెల పింఛన్ ఆగిపోయేదని, దీంతో వారికి తీవ్ర ఇబ్బందులు కలిగించేది అన్నారు. అంతేకాకుండా మరణించిన లబ్ధిదారుల పేర్లను తొలగించకుండా పింఛన్లు స్వాహా చేస్తున్న ఘటనలు వెలుగులోకి రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సరికొత్త విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. దీనికోసం ప్రభుత్వం సెర్ప్ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ను రూపొందించిందన్నారు. ఈ యాప్ ద్వారా పింఛన్ ఇచ్చే సమయంలో వేలిముద్రతో పని లేకుండానే లబ్ధిదారు ముఖాన్ని గుర్తించి పింఛన్ పంపిణీ చేస్తుందన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం : సిడిపిఓ శాంతిశ్రీ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 1): తల్లి పాలు బిడ్డకు అమృతంలాంటివని సిడిపివో శాంతిశ్రీ అన్నారు. శుక్రవారం ఐసిడిపి ప్రాజెక్ట్ మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఓ శాంతి శ్రీ మాట్లాడుతూ ..తల్లికి ముందుగా వచ్చే ముర్రుపాలను పుట్టిన శిశువుకు పట్టించాలి తెలిపారు. తల్లి పాలు పట్టించటం వలన శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, తల్లుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. తల్లులు పిల్లలకు పాలు ఇవ్వటం వలన గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి అనారోగ్యాలు దరి చేరకుండా ఉంటాయని పేర్కొన్నారు. శిశువుకు తల్లిపాలు పట్టించకపోవటం వలన భవిష్యత్తులో వారు చెడు వ్యసనాల బారిన పడే అవకాశం అధికంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుపర్వైసర్ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి ,ఎఎన్ఎం మంజుల , అంగన్వాడి టీచర్లు వరలక్ష్మి, సుగుణ, అనిత, ఆశ వర్కర్లు , తల్లులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ జాతీయ అధ్యక్షులను కలిసిన యాదిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 1) ః కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ జాతీయ అధ్యక్షులు, సీనియర్ నాయకులు అభిషేక్ మను సింఘ్వీని శుక్రవారం సుప్రీం కోర్టులోని ఆయన చాంబర్‌లో పీసీసీ లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు బక్కా రెడ్డి యాదిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు, పార్టీ లీగల్ సెల్ విభాగం పటిష్టతకు, కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పలు విషయాలు ఆయనతో చర్చించారు. నేడు జరిగే జాతీయ ఏఐసీసీ లీగల్ సెల్ కార్యవర్గ సమావేశంపై చర్చించడంతో పాటు పార్టీ లీగల్‌సెల్ అభివృద్ధికి కృషి చేయాలని అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు.

# విద్యార్థులకు మంచి వాతావరణాన్ని కల్పించాలి..




మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 1)ః విద్యార్థులకు మంచి వాతావరణాన్ని కల్పించాలని అజయ్‌కుమార్ అన్నారు. మణికొండ మున్సి పల్‌లోని ప్రభుత్వ పాఠశాలకు తమ వంతు కృషిగా బిఆర్ఎస్ వి జనరల్ సెక్రటరి సాయి తేజతో కలిసి బిఆర్ఎస్ వి అధ్యక్షులు అజయ్‌కుమార్ ప్రభుత్వ పాఠశాలకు 65వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పిల్లలు చక్కని వాతావరణంలో చదువుకునేలా చేయడం వలన మానసికంగా వారి ఎదుగుదలకు తొడ్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు పేద విద్యార్థులకు సాయం చేయడంలో ముందుండాలని అన్నారు. విద్యార్థులకు సాయం చేయడానికి ముందుండి సమాచారం అందించిన ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# చలో ఇందిరాపార్క్..



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 1)ః కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నేడు ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఓబిసి మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బి. శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధి విధానాలను నిరసన గా ప్రతి ఒక్కరు బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు, డివిజన్, మున్సిపల్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కొరారు.

# కృష్ణమూర్తి పోరాటం స్ఫూర్తిదాయకం

## సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు ) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య అన్నారు. శుక్రవారం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కృష్ణమూర్తి భవన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రావుల జంగయ్య మాట్లాడుతూ.. కాచం కృష్ణమూర్తి తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, రాచకొండ ప్రాంతాల్లోని పేదలకు భూములు పంపిణీ చేయాలని, కూలీ రెట్లు పెంచాలని, వెట్టి చాకిరి రద్దు చేయాలని దొరలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు పోచమోని కృష్ణ, ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, అన్నారం లెనిన్ , హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రమదానం.....

## సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో శ్రమదానం.....

### మొక్కలు నాటిన రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



మట్టిని చదును చేస్తున్న మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే టిఆర్ఆర్.



మొక్కలు నాటుతున్న మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.



పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 01). జనహిత పాదయాత్రలో భాగంగా రెండవ రోజు పరిగి మున్సిపల్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం ఉదయం శ్రమదానం కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 7గంటలకే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి లు ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో బయటి నుండి లోపలికి మట్టిని చదును చేసి శ్రమదానం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనంలో సమస్యలు తెలుసుకోవడానికే జనహిత పాదయాత్ర...

## బనకచర్ల ప్రాజెక్టులో రావాల్సిన వాటను ఆంధ్రాకు తాకట్టు పెట్టింది బీఆర్ఎస్..

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్....

పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్టు 01). రాష్ట్ర ప్రజలకు అనుగుణంగా పరిపాలన ఉంటుందని ఆదిశగా ప్రజా ప్రభుత్వం పరిపాలిస్తుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పరిగి ఎమ్మెల్యే టి. రాం మోహన్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్ళడం వలన వారిని నేరుగా కలిసే అవకాశం ఉంటుందని వారి సమస్యల్ని నేరుగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జన హిత పాదయాత్ర లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని అన్నారు. పాదయాత్రలో ప్రజలతో కలిసి సమస్యలు తెలుసుకోవడం, పార్టీ సమావేశంలో పార్టీ కార్యకర్తలతో వారి సమస్యలు సలహాలు సూచనలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుంటామన్నారు. జనహిత పాదయాత్ర పార్టీలో చర్చించి పార్టీ నిర్ణయం మేరకు చేపట్టిన పాదయాత్ర అని ఈ పాదయాత్ర లో సీఎం రేవంత్ రెడీ పాల్గొంటారని ఆయన స్పష్టం చేశారు. కులగణన చేపట్టి చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. బీసీలకు 42 శాతం బిల్లును ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కిందన్నారు. బనకచర్ల ప్రాజెక్టు గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్లనే మాకు నష్టం జరుగుతుందన్నారు. మనకు రావాల్సిన వాటను ఆంధ్రాకు తాకట్టు పెట్టింది గత బిఆర్ ఎస్ అని ఆరోపించారు. పైగా కాంగ్రెస్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తుందని దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని పేర్కొన్నారు. బనకచర్ల వల్ల రాష్ట్రానికి నష్టం రావొద్దనే కాంగ్రెస్ అడ్డుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.

# రాజీవ్ స్వగృహ లాటరీ తొలి రోజే రూ.35 కోట్లు ఆదాయం

## ● పోచారం డబుల్ బెడ్‌రూం ఫ్లాట్లకు లాటరీ పూర్తి, నేడు... సింగిల్ బెడ్ రూం కేటాయింపులు

ఘట్‌కేసర్ రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 1): ఘట్‌కేసర్ మండలం పోచారంలో ఉన్న రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్ల కేటాయింపునకు సంబంధించి లాటరీ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఈ లాటరీ రెండు రోజుల పాటు నిర్వహించనుండగా, తొలి రోజు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్లకు సంబంధించి కేటాయింపులు పూర్తి చేశారు. స్వగృహ చీఫ్ ఇంజినీర్ భాస్కర్ రెడ్డి, జనరల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, ఘట్‌కేసర్ ఎమ్మార్వో రజనీ సమక్షంలో ఈ ప్రక్రియ పారదర్శకంగా సాగింది. ఈ సందర్భంగా మొత్తం 190 మంది దరఖాస్తుదారులకు ప్రాథమికంగా ఫ్లాట్లను కేటాయించారు. ఈ విక్రయాల ద్వారా కార్పొరేషన్‌కు దాదాపు రూ.35 కోట్ల ఆదాయం లభించినట్టు అధికారులు వెల్లడించారు.



లాటరీ ప్రక్రియను నిర్వహిస్తున్న అధికారులు

బండ్లగూడ లాటరీలో అవకాశం లభించని వారికి కూడా ఈ లాటరీలో అవకాశం కల్పించడంతో అభ్యర్థుల్లో హర్షాతిరేకం కనిపించింది. ఒక్కొక్క ఫ్లాట్‌కు ఒక దరఖాస్తు మాత్రమే వచ్చిన ఘటనలు ఎక్కువగా నమోదవడం విశేషం.

నేడు (ఆగస్టు 2న) సింగిల్ బెడ్‌రూం ఫ్లాట్లకు లాటరీ ప్రక్రియ జరగనుందని, ఆ రోజు దరఖాస్తులను స్వీకరించి, అదే రోజే లాటరీ ద్వారా ఫ్లాట్లను కేటాయిస్తామని స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం తెలిపారు.

ఈలాటరీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, స్వగృహ వెబ్‌సైట్, యూట్యూబ్ లైవ్, ఇతర సోషల్ మీడియా వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# బడికి డుమ్మా కుదరదిక..

## ● టీచర్లకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్
## ● మొబైల్ యాప్ ఫేస్ రికగ్నిషన్‌తో పిఆర్టీయు మండల శాఖ అధ్యక్షులు కృష్ణరెడ్డి




**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 01)** బడులకు గైర్హాజరవుతున్న టీచర్లను గాడినపెట్టేందుకు ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ సరికొత్త అస్త్రాన్ని ప్రవేశ పెట్టారు టీచర్లకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ (ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేయనున్నది, ఉపాధ్యాయుల హాజరు విధానం అధికారికంగా ప్రారంభమైంది. ఈ వ్యవస్థతో ఉపాధ్యాయులు తాము పాఠశాల ప్రాంగణంలో ఉన్నపుడే మొబైల్ ద్వారా ముఖ గుర్తింపు ద్వారా స్వీయ హాజరును నమోదు చేయవలసి ఉంటుంది.ఈ విధానం ద్వారా ఉపాధ్యాయుల హాజరును పారదర్శకంగా సమయానికి నమోదు చేయగలుగుతారు. పాఠశాల పరిధిలో లేకపోతే హాజరు నమోదు కాకుండా 'location mismatch' వంటి సందేశం వస్తుంది.అనంతరం డ్యూటీపై ఇతర శాఖల కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు OD (On Duty) వివరాలను FRSలో నమోదు చేయవలసి ఉంటుంది.ఈ ఆధునిక సాంకేతికతతో కూడిన పద్ధతి ఉపాధ్యాయుల విధులకు హాజరువిషయంలో ఖచ్చితత్వాన్నితీసుకువస్తుందనిఅధికారులు తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి సహకరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



ఇళ్లు కోల్పోతున్న వారితో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్,మేజర్‌న్యూస్(ఆగస్టు1):** కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక కడా కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బల్‌రాంనాయక్‌తో కలిసి ఆలయ పరిసరాల్లో ఇళ్లు కోల్పోతున్న 96 మందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు కోల్పోతున్న వారికి భూమి నష్ట పరిహారంతో పాటు భవనం ఖర్చు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చట్టం ప్రకారం డబ్బులు అందించనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా భూసేకరణ కోసం జిల్లా కలెక్టర్ జారీ చేసిన నోటీఫికేషన్‌లో స్థలానికి సంబంధించి తక్కువ, ఎక్కువ, మిస్సింగ్ ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. సమావేశంలో ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, ఎస్సై జీవీ.సత్యనారాయణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహాగర్జనను జయప్రదం చేయాలి

## నేడు కొడంగల్‌కు మందకృష్ణ మాదిగ రాక

కొడంగల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 1): వృద్దులు, దివ్యాంగులు, వితంతవులు, బీడీ కార్మికుల పింఛన్‌లను పెంచాలంటూ శనివారం కొడంగల్‌లో నిర్వహించే మహాగర్జనను జయప్రదం చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు అందె రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌లను పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో నిర్వహించే మహాగర్జనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. వృద్దులు, దివ్యాంగులు, వితంతువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు నరేంద్ర, నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు ఆనంద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్, కార్యదర్శి అంజి, అంబేద్కర్ ప్రజా సంఘాలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రమేశ్‌బాబు, శ్రీనివాస్, విద్యార్థి నాయకులు మధు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ విగ్రహం నిర్మాణానికి స్థలం కేటాయింపు

## స్థానిక ఎమ్మెల్యే సూచన...మంత్రాల చెరువు కట్టపై నిర్మించుకోండి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01): కామధేను సహిత శ్రీకృష్ణ భగవాన్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయింపుల్లో స్థానిక ఎమ్మెల్యే ను యాదవులు కోరగా మంత్రాల చెరువు కట్టపై ప్రతిష్టించండిని సూచన అందించిన సబితా రెడ్డి. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని యాదవ కులస్తులు ఆధ్వర్యంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రాల చెరువు దగ్గర కామధేను సహిత శ్రీకృష్ణ భగవాన్ విగ్రహం నిర్మాణం కొరకు స్థలం కేటాయించి, సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని వారి స్వగృహం శ్రీనగర్ కాలనీలో కలిసి కోరారు. వెంటనే సబితా ఇంద్రారెడ్డి స్పందించి మంత్రాల చెరువు కట్టపై శ్రీ కృష్ణ భగవాన్ నిర్మాణాన్ని ప్రతిష్టించండి అనడంతో యాదవులందరూ సంతోషించారు. కమిటీ సభ్యులందరూ ఆమె ను యాదవ కండూవాతో సన్మానించి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. సబితా రెడ్డి మాట్లాడుతూ...జిల్లేలగూడ, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో యాదవ కులస్తులందరూ ఏకమై మంత్రాల చెరువు దగ్గర కామధేను సహిత శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహం నిర్మాణం చేపట్టాలని ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. చందన చెరువు వద్ద అన్ని కులాలకు సంబంధించిన విగ్రహాలు నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని యాదవులు కూడా సాధ్యమైనంత త్వరగా విగ్రహం నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీ కృష్ణ విగ్రహం నిర్మాణం కమిటీ సభ్యులు జెనిగె జంగయ్య యాదవ్, బచ్చనబోయిన కాశిరాంయాదవ్, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, అబ్బనమోని గోపి యాదవ్, వర్దం నాగేశ్ యాదవ్, జెనిగె శ్రీశైలం యాదవ్, జిల్లేలగూడ, మిర్ పేట్ యాదవకుల పెద్దలు రాసాల నర్సింగ్ రావు యాదవ్, మద్ది యాదగిరి యాదవ్, తొలిసూరి నర్సింహ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, బెల్లి మల్లేష్ యాదవ్, మెట్టు సూదిప్ యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నారి క్రీతిన్ శివ్ పుట్టినరోజు వేడుక

### ఆశీర్వదించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 01) 5 : శంషాబాద్ మండల పెద్దగోల్కొండ మాజీ సర్పంచ్ ఆనేగౌని నరసింహ గౌడ్ మనవడు, ఆనేగౌని శ్రీధర్ %-% మౌనిక దంపతుల కుమారుడు క్రీతిన్ శివ్ గౌడ్ మొదటి పుట్టినరోజు శుక్రవారం రాత్రి శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని జైత్రి కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరై చిన్నారి క్రీతిన్ శివ్‌తో కలిసి కేక్ కట్ చేసి ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే అభిలషించారు. పుట్టినరోజు వేడుకలో పిసిసి ఉపాధ్యక్షుడు వేణు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే.చంద్ర రెడ్డి, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్, చిన్న గోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు దండు ఇస్తారి, సుదర్శన్ గౌడ్, రాజ్‌కుమార్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పొగాకు రాజగోపాల్, రాణి రవి, దేవిక జగన్ గౌడ్, మహీందర్ రెడ్డి, సుజాత వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు దేపల్లి జ్యోతి గౌడ్, యాదయ్య గౌడ్, జ్యోతి రవీందర్, కుమార్ స్వామి గౌడ్ పాల్గొన్నారు.అదే విధంగా పార్టీ సీనియర్ నాయకులు నందరాజ్ గౌడ్, కట్ట సంతోష్ గౌడ్, చిలుక మర్రి మహేందర్, కోటేశ్వర్ గౌడ్, నరేందర్ గౌడ్, విట్టల్ నాథ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ఆనంద్, జర్కి రమేష్ తదితరులు హాజరై చిన్నారి క్రీతిన్ శివ్‌ను ఆశీర్వదించారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

## -కొడుకు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సామాగ్రి అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 1) ః ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈవో లక్ష్మణ్, దాత నరేందర్(రిపోర్టర్) అన్నారు. శుక్రవారం నరేందర్ కుమారుడు అయాన్‌సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 50మంది విద్యార్థులకు పైగా నోటు బుక్స్, పెన్నులు, ఐడీకార్డు, ప్రభుత్వ పాఠశాల లోగో బెల్టులు ఎంఈవో లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.... డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనల విధానంలో భాగంగా పే బ్యాక్ సొసైటి నినాదంతో ముందుకు సాగుతూ విద్యార్థుల విద్యకై ఈ కార్యక్రమం చేశామన్నారు. తమ కుమారుడు అయాన్ సిద్ధార్థ్‌ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని, తోటి విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరపడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎంఈవో లక్ష్మణ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినందుకు నరేందర్‌ను అభినందించారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణ, ఉపాధ్యాయురాలు కవిత, నాగర్‌గూడ మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, విలేజ్ సెక్రటరీ అజీమ్, వెంకటేష్, ముక్తార్ విఠల్‌గౌడ్, మహ్మద్ అబేద్ సలీం, మనీషా తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు వినతిపత్రం అందజేత



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 01) :గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ అక్కడ జరుగుతున్న సమావేశంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్యమకారుల పట్ల సానుకూలంగా స్పందించి తమ బృందాన్ని స్వయంగా తీసుకెళ్లి మీనాక్షి నటరాజన్ ను పరిచయం చేశారని, ఉద్యమకారుల సమస్యలను చెప్పుకోవడానికి ఎంతగానో సహకరించిన మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్క రామ్ ముదిరాజ్ , తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు అందేకర్ బాబూలాల్, జ్ఞానటి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ శంకర్ కుమార్ నాయక్‌కి శుభాకాంక్షలు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01):నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడుతో పాటు పలువురు నాయకులు కలిసి నూతనంగా మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో సీఐగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పోలీస్ స్టేషన్ సీఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శంకర్ కుమార్ నాయక్ ని ఇందిరమ్మ హౌసెస్ కోఆర్డినేటర్ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సలహాదారులు అధ్యక్షులు రమేష్ కార్యదర్శి తిరుపతయ్య బాలు గిరి నరసింహారావు ప్రసాద్ నాగరాజు సతీష్ విష్ణు సభ్యులు సీఐ శంకర్ కుమార్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## దాసరి బావమ్మ చిత్రపటానికి సిఐటియు ఘనంగా నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01):మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో దాసరి బావమ్మ గుండె పోటు తో మరణించడం జరిగింది. ఆమె చిత్రపటానికి సిఐటియు బాలాపూర్ మండల కమిటీ తర్పున పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. దాసరి బావమ్మ వారి కుటుంబ సబ్యులకు ప్రగడ సానుబూతిని కమిటీ సభ్యులు కలిసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాలాపూర్ మండల అద్యక్షుడు దాసరి బాబు ,వెంకట రామి రెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ అద్యక్షుడు యాదగిరి,శ్రీధర్ , నర్శింహ, బి. బావమ్మ , బి. కమలమ్మ, లలిత , అంజూర, బరతమ్మ, బి. రవి సూపర్‌వైజర్ బాలకృష్ణ,రాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు



కందుకూరు,మేజర్‌న్యూస్ (ఆగస్టు 01): కందుకూరు మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలలో ఖాళీగాఉన్న సీట్లకోసం స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహించబడుతుందని ప్రిన్సిపల్ విష్ణుప్రియ తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపల్ పత్రిక ప్రకటనలో తెలుపుతూ..ఇంటర్ కళాశాల మొదటి సంవత్సరం ఎంఈసీలో 20 సీట్లు,పాఠశాల 6వ తరగతిలో 8 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హులైన విద్యార్థులు 4వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు నేదునూరు పాఠశాలకు వచ్చి ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని కోరారు.

## నూతన సీఐకి రాఘవేందర్ రెడ్డి ఘన సత్కారం



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 01): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పదవి బాధ్యతలు స్వీకరించిన శంకర్ నాయక్ ని ఏ ఐ సి సి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు సామ బాస్కర్ రెడ్డి మలిదశ ఉద్యమకారులు కొవ్వూరు రాకేష్ ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోండి

## ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం

### : కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు,1): వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా లతో కలిసి మున్సిపల్, రెవెన్యూ, వైద్య, విద్య, ఇతర శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ,... అద్దె భవనాల్లో నడుస్తున్న ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని సూచించారు. 15వ ఆర్థిక కమిషన్ నిధులను వినియోగించి ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను చేపట్టాలన్నారు.

**పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ**

డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయాలని తెలిపారు. ఫీవర్ సర్వేలు నిర్వహిస్తూ, ర్యాపిడ్ కిట్లతో వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.

**విద్య, వ్యవసాయ రంగాల్లో సమీక్ష**

నూతనంగా ప్రారంభమైన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అ ది. కా ర ు ల న ు ఆదేశించారు. రైతులకు సబ్సిడీపై అందించే ఎరువులు కొరత లేకుండా ఉండేందుకు మండల స్థాయిలో ఫెర్టిలైజర్ షాపులను ప్రతి వారం తనిఖీ చేయాలని, స్టాక్ రిజిస్టర్‌ను ప రి శీ లి ం చా ల ని సూచించారు.




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్..



**ఇతర ముఖ్యాంశాలు:**

– నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకం కింద 60 ఏళ్ల లోపు మృతుల కుటుంబాలకు రూ.20,000 ఆర్థిక సాయం అందించాలన్నారు.

– వనమహోత్సవంలో లక్ష్యంగా నిర్దేశించిన మొక్కల నాటును సమయానికి పూర్తి చేయాలని సూచించారు.

– రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని పేర్కొన్నారు.

– భూ–భారతి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

– స్లమ్ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి జి ప్లస్ 3 లేదా 4 అంతస్తుల పక్కా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు.

ఈ సమీక్షలో డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓలు వెంకట ఉపేందర్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ బోనాల ఆచారంలో కలెక్టరేట్‌లో ఘనంగా ప్రత్యేక పూజలు



భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పిస్తున్న అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న అధికారులు అభినందనీయం - కలెక్టర్ మను చౌదరి**

**ప్రజలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా పరిపాలనతో పాటు పరంపరల పట్ల కట్టుబాటు అవసరం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 1):** భక్తి, భద్రత, భౌతిక అభివృద్ధి సమపాళ్లలో సాగాలని, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రభుత్వం, అధికార యంత్రాంగం ముందుండి పాటించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పిలుపునిచ్చారు. బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మేడ్చల్ కలెక్టరేట్ ఆవరణలోని శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారి ఆలయంలో కలెక్టర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ –“మన చట్టబద్ధ విధులను నిర్వర్తించడంలో ఎంత నిబద్ధత ఉంటుందో, మన సంప్రదాయాలను కాపాడడంలోనూ అంతే భక్తి ఉండాలి. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఉద్యోగి భాగస్వామిగా మారడం ఆధ్యాత్మికతకు దోహదం చేస్తుంది” అని అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి. విజయేందర్ రెడ్డి, రాధిక గుప్తా సాంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించగా, జిల్లా అధికారులు, ఉద్యోగులు పోతురాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వేడుకలు అట్టహాసంగా సాగాయి. కార్యక్రమ ఏర్పాట్లను ఎస్సీ వె ల్ఫే ర్



అ ధి కా రి , జిల్లా టీజీఓ అధ్యక్షుడు జి. వినోద్ కుమార్ సమన్వయపూర్వకంగా నిర్వహించారు. టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు, కార్యదర్శి ఎ. కురుమూర్తి ఈ సందర్భంగా పాల్గొన్నారు.

ఈ వేడుకలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్‌డిఏ అధికారి సాంబశివరావు, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, కలెక్టరేట్ పరిపాలన విభాగ అధికారి రామోహన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మి, సివిల్ సప్లై డీఎం సుగుణ బాయి తదితర శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## లక్ష్మప్ప కుటుంబానికి మానవత్వ సహాయం

● మేడ్చల్ డిపో ఉద్యోగులచే

రూ.76,450/- ఆర్థిక సాయం అందజేత



లక్ష్మప్ప కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న తోటి ఉద్యోగులు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 1):** మానవతా విలువలకు మేడ్చల్ డిపో ఉద్యోగులు అద్దంపట్టారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డ్రైవర్ లక్ష్మప్ప కుటుంబాన్ని ఆదుకునేందుకు డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు, సూపర్వైజర్లు చందా రూపంలో శుక్రవారం రూ.76,450/- సేకరించి మృతుడి భార్య కవిత, కూతుళ్లు సింధు, బిందులకు అందజేశారు. ఈ సాయాన్ని మేడ్చల్ డిపోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహలతల సమక్షంలో అందజేశారు. పిల్లల చదువు నిమిత్తంగా ఈ సహాయాన్ని అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ బోర్డు సభ్యుడు భూమిరెడ్డి కిషన్, ఉద్యోగులు చోళ్ల శేఖర్, శివకుమార్, భూపల్లి శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన మేడ్చల్ డిపో ఉద్యోగుల సహృదయతను పలువురు అభినందిస్తున్నారు.

## పెద్దేముల్ మండలంలో ఆహార భద్రత కార్డుల పంపిణీ

● రెండు రోజుల్లో అన్ని గ్రామాలల్లో పంపిణీ పూర్తి

● మండలానికి 1215 కొత్త కార్డులు

● తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



పెద్దేముల్ మండల ఆత్కూర్‌లో రేషన్ కార్డులు పంపిని చేస్తున్న రెవెన్యూ, పంచాయతి అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 01):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగ పంపిణి చేసిన ఆహర భద్రత (రేషన్ కార్డుల )ను పెద్దేముల్ మండలంలో రెండు రోజుల్లో పంపిని చేయడం జరుగుతుందని పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆత్కూర్, బండమీదిపల్లితో పాటు పలు గ్రామాలల్లో రెవెన్యూ, పంచాయతి అధికారులు ఆయా గ్రామాల నాయకులు, గ్రామ పెద్దల సమక్ష్యంలో లబ్ధిదాలరు రేషన్ ఆహర భద్రత కార్డులను పంపిణి చేశారు. మిగిత అన్ని గ్రామాలల్లో రెండు రోజుల్లో పంపిణి చేయడం పూర్తి అవుతుందన్నారు. మండలంలో కొత్త రేషన్ కార్డుల కోసం 3260 మంది లబ్ధిదారులు దరఖాస్తులు పెట్టుకోగ, ప్రభుత్వం 1215 కొత్త కార్డులను ప్రభుత్వం మంజురు చేయడం జరిగిందన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలల్లో ఆయా గ్రామ పంచాయతి కార్యదర్శుల ద్వార అందచేయడం జరుగుతుందన్నారు. వారిక ప్రభుత్వం మూడు నెలల బియ్యం కూడ అందచేయడం జరిగిందన్నారు.



పెద్దేముల్ మండల బండమీదిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తున్న దృశ్యం

## వసతి గృహాల్లో, ఆదర్శ పాఠశాలల్లో నిర్వహిస్తున్న

# మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలి...



- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- నవాబుపేట మండలంలో పర్యటించిన కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( ఆగస్టు 01):** వసతి గృహాల్లో, ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న మరమత్తు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం నవాబ్ పెట్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాల, బీ.సీ.వసతి గృహం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీ.సీ. వసతి గృహం పనులను పూర్తి చేసి ఆగస్టు 15 లోపు అన్ని వసతులతో అందుబాటులోకి తీసుకురావాలని అధికారుల సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడంతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని ఆయన తెలిపారు. వసతి గృహాల్లోని విద్యార్థిని విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కేజీబీవీ పాఠశాలలోని తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఇంగ్లీషులోనే మాట్లాడుకోవాలని, అప్పుడే ఇంగ్లీషును అనర్గళంగా మాట్లాడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభిప్రాయాలను, కావలసిన సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు నోటు పుస్తకాలను కలెక్టర్ అందజేశారు. మండలంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణాలు చేపట్టుకుంటున్న లబ్ధిదారులకు చెల్లింపుల్లో ఏదైనా సాంకేతిక లోపం ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ చేపట్టుకుంటున్న తీరును పరిశీలించి లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ ఆకస్మిక తనిఖీలో తహసీల్దార్ బుచ్చయ్య, ఎంపీడీవో అనురాధ, ప్రిన్సిపాల్‌లు డాక్టర్ కృష్ణకుమార్, శ్రీలత, పంచాయతీ కార్యదర్శి నవనీతలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లోప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 01):** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ 1వ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యుల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని మరియు ఒక కుటుంబంలో ఒక విద్యార్థికికి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాకు మొత్తం 02 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ షెడ్యుల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్డులు 01. 6.2018 నుండి 31. 05.2019 మధ్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ధరఖాస్తూ ఫారాలు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 10 కలెక్ట రేట్ కార్యాలయంలో వికారాబాద్ పొందగలరు. పూర్తి చేయబడిన నిర్ణీత ధరకాస్తు పారంను సంబంధిత ధ్రువపత్రములతో సమర్పించుటకు చివరి తేది. 08.08.2025 పూర్తి వివరాలకు 9573859268 నెంబర్ ను సంప్రదించగలరు అని ఆయన తెలిపారు.

## రైతులు పట్టా భూములు తీసుకోవడం తగదు

### జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి



ఏసీపీ రాజుతో మాట్లాడుతున్న నర్సింహరెడ్డి, దేవేందర్‌రెడ్డి

**కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01):** రైతులు సాగుచేసుకుంటున్న పట్టా భూములను రెవెన్యూ అధికారులు తీసుకోవడం తగదని రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, బీజేపీ మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని ముచ్చర్ల ఫార్మాసిటీకోసం 123 సర్వే నంబర్‌లో 580 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి కేటాయించారు. ఇట్టి సర్వేనంబర్‌లో మూడు ఎకరాలు తక్కువగా వచ్చిందని రెవెన్యూ అధికారులు, పోలీసులతో హద్దురాళ్ళు పాతుతుండడంతో దెబ్బడగూడ సర్వేనంబర్ 31లో పొలంఉందని సర్వే చేసి హద్దులు పాతుతుండగా రైతులు అడుకున్నారు. దీంతో శుక్రవారం రైతుల పొలం వద్దకు నర్సింహరెడ్డి నాయకుతలో కలిసి పరిశీలించి ఫార్మాసిటీకోసం సేకరించిన భూములు కాకుండా ఇతర రైతుల పొలాల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. రైతుల సమస్యను ఆర్డీవో,తాహసీల్దార్, ఏడీ సర్వేయర్ ల దృష్టికి తీసుకెళ్ళగా వారు సానుకూలంగా స్పందించి రైతుల పొలాలు సర్వేచేసిన తర్వాతనే హద్దు నిర్ణయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలోజిట్ట రాజేందర్‌రెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, సురసాని భూమిరెడ్డి, సుధాకర్‌రెడ్డి ,రఘునందన్, చెన్నారెడ్డి, జైపాల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగూడలో ఘరానా మోసం



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 01) : శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో ఘరానా మోసం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మన్నే ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి తన సహచరులు కొమ్మ వెంకటేష్, సర్ఫరాజ్, ముస్తఫా అలీలతో కలిసి మృతుడు మహమ్మద్ మూసా పేరిట ఖాళీగా ఉన్న ప్లాట్లను తనకు అమ్మినట్లు నకిలీ నోటరీలు సృష్టించి, వాటిని నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ ద్వారా నిజమైనదిగా చూపించి మోసం చేయాలని కుట్ర పన్నాడు. ప్రధాన నిందితుడు మన్నే ప్రవీణ్ కుమార్ తన వద్ద ఉన్న మూసా సంతకాలు ఉన్న రెండు 100 స్టాంప్ పేపర్లను ఉపయోగించి, ప్లాట్లను తన పేరుపై నకిలీ సేల్ డీడ్ లు రూపొందించాడు. నోటరీ కోసం ఒక అడ్వొకేట్ స్టాంప్‌ను నకిలీగా తయారు చేశాడు. నకిలీ డాక్యుమెంట్లకు జిల్లా రిజిస్ట్రార్ చేసినట్లు రిజిస్ట్రార్ సంతకము మరియు స్టాంప్ ఫోర్జరీ చేసి, హమీద్ అనే వ్యక్తి ద్వారా నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ సర్టిఫికేట్లు తీసుకున్నారు. ఈ నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా ప్లాట్లను ఇతరులకు అమ్మాలని ప్రయత్నించగా, అసలైన కొనుగోలుదారులు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నకిలీ ప్లాట్ లావాదేవీలకు సంబంధించి నిందితులపై కేస్ నమోదు చేసి, జుడీష్యల్ రిమాండ్ నిమిత్తము కోర్ట్ లో హాజరు పరచడమైనది అని శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపినారు. దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడములో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ, సాదత్ అలీ ఇతర సిబ్బందిని అబినందించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి....!

### తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 01):** వికారాబాద్ నియోజక వర్గంలోని ధారూర్‌లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముగించుకుని అనంతగిరి గుట్ట మీదుగా వికారాబాద్ వస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు అనంతగిరి గుట్ట దిగువన బైక్ యాక్సిడెంట్ అయి రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని గుర్తించి వెనువెంటనే కాన్వాయ్‌ను ఆపి వాహనం దిగారు. బాధితుడిని పరామర్శించి అవసరమైన ప్రథమ చికిత్స అందించాలని తన సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. అంంబులెన్స్ ను పిలిపించి గాయపడ్డ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని స్థానిక పోలీసులను స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశించారు. ప్రమాద ఘటన చూసిన వెంటనే సభాపతి గారు కాన్వాయ్‌ను ఆపడం, ఆయన స్పందించి న తీరు, బాధితుడికి ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు సభాపతి ప్రసాద్ కుమార్‌ను ప్రశంసించారు.



### నేడు మన్నెగూడ జె.యం.ఆర్ గార్డెన్‌లో

## నూతన రేషన్ కార్డుల పంపిణి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 01) :అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో నేడు నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ జె.యం.ఆర్ గార్డెన్ లో ఉదయం 11 గంటలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అర్హులకు రేషన్ కార్డుల పంపిణి ఉంట్టుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఏమి సాధించారని పాదయాత్ర చేస్తున్నారు..?

## వికారాబాద్ జిల్లా బీజేపి పార్టీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి.

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి సాధించారని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ పాదయాత్ర చేస్తున్నారని వికారాబాద్‌జిల్లా బీజేపి పార్టీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా పాలనలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను నెరవేర్చకుండా ప్రజలను నిలువునా మోసం చేసి పాదయాత్ర చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ పాదయాత్ర సఫలీకృతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ జిల్లాకు సంబంధించి సీఎం, స్పీకర్‌లు ఉన్నప్పటికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం కోడంగల్ ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలుపుతున్నారు. ముందుగా ప్రజలకు ప్రాదయాత్ర ఎందుకు చేస్తున్నారో వాటి అంశాలను తెలియజేయాలని అంటున్నారు.

గతంలో కేంద్ర ప్రభుత్వం అనంతగిరి టూరిజం అభివృద్ధికి వంద కోట్లు ఫండ్ విడుల చేస్తే దాన్ని ఇప్పటి వరకు వినియోగించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయ్యారైందని అందులో తాండూరు రోడ్డు కాగ్నానదిపై నిర్మించిన బ్రిడ్జిపైన పెద్ద రంధ్రం పడిందిందన్నారు. గత ప్రభుత్వం హాయంలో నాసిరకంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. ముఖ్యంగా పాదయాత్ర ఒక పార్టీపై ప్రజలలో ఆధరణ తగ్గినప్పుడు చేస్తారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం కోల్పోతున్న తరుణంలో పాదయాత్ర చేయడం ఆలోచనకు గురి చేస్తుందన్నారు. సీఎంపై విశ్వాసం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్‌తో పాదయాత్ర చేయిస్తున్నారనితెలిపారు.

బీసీలకు హామి ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని తెలిపారు. జిల్లాలో రోజు రోజుకు బీజేపి పార్టీ బలపడుతుందని స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామాలలో పార్టీ జెండాను ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపి జిల్లా అధ్యక్షులు సదానంద్ రెడ్డి, నాయకులు వడ్ల నందు, కొనింటి నవీన్ కుమార్, శివరాజ్ గౌడ్, రాజు,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

- 236 మంది విద్యార్థులకు ...185 మంది హాజరు ... 51 మంది విద్యార్థులు గైరాజర్
- విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందిచాలి ...
- గోట్లపల్లి మోడల్ స్కూల్‌ను పరిశీలించిన
- పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంఈఓ నర్సింగ్ రావు



పెద్దేముల్ మండల గోట్లపల్లి మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం బియ్యంను పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 01):** తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ... విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందిచాలని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దేముల్ మండల గోట్లపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలను తనికి చేశారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు వండించే బియ్యంను పరిశీలించారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అదేశించారు.మెను ప్రకారం బోజనం పెట్టాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ మెను ప్రకారం భోజనం పెట్టాలని ... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ... విద్యార్థులు గైరాజ్ కాకుండా చుడాలని ... నాణ్యమైన విద్యను అందేల చుడాలని ... విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండేల చుడాలని ప్రిన్సిపాల్ గాయత్రికి సూచించారు. శుక్రవారం పాఠశాలను తనికి చేయగా మొత్తం 236 మంది విద్యార్థులకు 185 మంది విద్యార్థులు హాజరు కాగ , 51 మంది విద్యార్థులు గైరాజ్‌కావడం ఏమిటని తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంఈఓ నర్సింగ్‌రావులు ప్రశ్నించారు. గత ఏడాది ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడుగగా 295 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ గాయత్రి తెలియచేశారు. ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగ ప్రభుత్వం ఆదర్శ పాఠశాలల్లో కూడ అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైన విద్యార్థుల సంఖ్యను పెంచేల కృషి చేయాలన్నారు.

అనంతరం వంట గదిని పరిశీలించగా సుమారు ఎనమిది నెలల నుండి మధ్యాహ్న భోజన బిల్లు లేదని, అప్పు చేసి వంటలు చేయవలసి వస్తుందని , కనీసం వంట గ్యాస్ లేక వంటలు కట్టెల పోయ్యిలపై వండ వలసి వస్తుందని వంట ఆయలు సునిత, జయలు తహసీల్దార్‌కు వివరించారు. ప్రభుత్వం నుండి రెండు నెలకు ఓ సారి మధ్యాహ్న భోజన బిల్లులు వచ్చేల చూడాలని ఆయలు అధికారులను కోరారు. ఈ విషయాన్ని తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతా మని ఎమ్మార్వో, ఎంఈఓలు తెలియచేశారు. మిషన్ భగీరథ నీరు పాఠశాలకు రావడం లేదని , గోట్లపల్లి పంచాయతికి ప్రత్యేక అధికారికి ఎమ్మార్వో ఉండటంతో ఈ విషయాన్ని గ్రామ పంచాయతి కార్యదర్శితో మాట్లాడి నీరు వచ్చేల చుడాలని ఎమ్మార్వో తెలియచేశారు. మండల విద్యాధికారి నర్సింగ్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చె గుడ్డు తప్పకుండా ఇవ్వాలని , గుడ్డు సక్రమంగా ఇవ్వడం లేదని పిర్యాదులు వస్తే విచారణ చేపట్టి తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



పురుగులు లేకుండా చుడాలని బియ్యంను పరిశలిస్తున్న ఎంఈఓ నర్సింగ్‌రావు

## బషీరాబాద్ మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**బషీరాబాద్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 01):** పిఆర్టీయు బషీరాబాద్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహారెడ్డి, రవీందర్, ఆధ్వర్యంలో బషీరాబాద్ మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల PRTUTS 2025-26 సంవత్సరపు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా గౌరవాధ్యక్షులు దరిమీది వెంకట్ రామ్ రెడ్డి, పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సంఘమైన మా పిఆర్టీయు ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని తెలియజేశారు. మా సంఘం ఎమ్మెల్సీ శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి , ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జరిగే సిపిఎస్ మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చారు. మా ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పిఆర్సి గురించి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి చర్చించడం జరుగుతుంది అని అలాగే మాకు రావాల్సిన డి ఏ గాని జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, ఈఎల్స్ సరెండర్ అమౌంట్, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలన్నీ కూడా త్వరలో ఇప్పించే బాధ్యత మాది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రవికాంత్ ఈశ్వర్ గౌడ్ నాగరాజు విజయ్ కుమార్ జోషి, అయూబ్ పాషా, శ్రీనివాస్ గౌడ్, జిల్లా బాధ్యులు రవికుమార్,అల్లావుద్దీన్,సులేమాన్, ముస్తఫా, నాగరా జు రామ్ చందర్, నర్సింలు మండల బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి,మౌలానా, ఎల్లప్ప, మధుసూదన్ గౌడ్,శరణ్ శ్రీనివాస్, కవి కుమార్ పాల్గొన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ గ్రామ కమిటీలు

### - మండల పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్



కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 01): జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు కోటిపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ అధ్యక్షులు అనిల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన జిన్నారం, ఎనికేపల్లి గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిన్నారం గ్రామ అధ్యక్షులుగా ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ హాశం, ఎనికేపల్లి గ్రామ అధ్యక్షులుగా రవి వర్కింగ్ ప్రెసిడెంట్గా యేసులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మహేందర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు , మాజీ సర్పంచ్ పార్టీ బీసీ అధ్యక్షులు జి.మల్లయ్య, మాజీ సర్పంచ్ రామ్ చందర్, మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాబు నాయక్, యూత్ అధ్యక్షులు పురుషో త్తం, మండల జనరల్ సెక్రెటరీ హుస్సేన్, నాయకులు అరుణ్, జిన్నారం, ఎనికేపల్లి గ్రామ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ ప్రమోషన్‌కు డీఎస్సీ అపాయింట్మెంట్ వారిగా వెరిఫికేషన్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01):** స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ ప్రమోషన్ కు అర్హత కలిగిన ఉపాధ్యాయులు నేడు ఉదయం 10:00 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు,ఒరిజినల్ సర్వీస్ బుక్ అనెక్స జరీను పూర్తి చేసుకుని ఈ క్రింది సూచించిన డీఎస్సీ అపాయింట్మెంట్ వారీగా వెరిఫికేషన్ కొరకు హాజరు కావాలని డిఈఓ రేణుకా దేవి తెలిపారు.

General : up to DSC 2006
SC : up to DSC 2012
ST : up to DSC 2017
PHC: up to DSC.2017

1) SA(Bio.Sci.) ,SA (Phy. Sci.) --- DIET VIKARABAD.
2) SA(ENG),SA(Hindi),SA(Tel.) SA(Urdu)SA(Spl.Ed.) : ZPHS (Girls) VIKARABAD.
3) SA(Maths),PSHM: ----ZPHS Boys) VIKARABAD.
4) SA(Social),SA(Phy.Edn) (PD): -ZPHS (Girls) VIKARABAD.

# ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. లలితా దేవి



అవగాహన కల్పిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ః ప్రతి శుక్రవారం జరిగే డ్రై డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయ ఆవరణలో నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి పేర్కొన్నారు.

కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో లార్వా నివారణ చర్యలు తీసుకోవడం జరిగిందని ఐ డి ఓ సి కార్యాలయంలోనీ అన్ని బాత్రూములు, హాళ్లు మరియు క్యారీ డార్‌లలో దోమల నివారణకు ఆల్ఫా సైప్రో మిత్రాన్ రసాయనాన్ని స్ప్రే చేయడం జరిగిదని తెలిపారు. కార్యాలయం పై భాగంలో ఉన్న చెత్త మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. నివారం సాయంత్రం ఐడిఓసి కార్యాలయ ఆవరణలో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. లార్వా మరియు దోమల నివారణ కార్య క్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వయంగా పర్యవేక్షించారు. అంతేగాక జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు సిబ్బంది ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను పురస్కరించుకొని ప్రజలకు దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ నీటి నిల్వ ప్రాంతాలలో లార్వా మరియు దోమల నివారణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డెమో వి శ్రీనివాసులు, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యం మరియు క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్ప్రే వర్కర్స్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తలకొండపల్లి ఏపిఎంగా బాధ్యతలు చేపట్టిన బుర్రి రామస్వామి

★నూతన ఏపిఎం రామస్వామిని సత్కరించిన ఉద్యోగులు, సిబ్బందితో పాటు స్థానిక నాయకులు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01): ఇందిరా క్రాంతి పథం తలకొండపల్లి మండల నూతన ఏపిఎమ్‌గా బుర్రి రామస్వామి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు తలకొండపల్లి ఏపిఎమ్‌గా పనిచేసిన శ్రీదేవి నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలానికి బదిలీపై వెళ్ళగా ఆమె స్థానంలో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నుండి వచ్చిన రామస్వామి తలకొండపల్లి ఏపిఎమ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపిఎమ్‌తో పాటు ఇక్కడ సేవలందించిన ఏపిఎమ్ శ్రీదేవిలను కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, వివిధ గ్రామాల మహిళా సమాఖ్యల సభ్యురాండ్లు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, వివిధ గ్రామాల మహిళా సమాఖ్యల సభ్యురాండ్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎర్ర రాయి తరలిస్తున్న అక్రమార్కులపై

# టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

- ఐదు ట్రాక్టర్‌లు ... రెండు జేసీబీలు స్వాదీనం
- పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- పలువురు డ్రైవర్‌ల పై కేసులు నమోదు



పట్టుకున్న జేసీబీ , ఐదు ట్రాక్టర్‌లను సీజ్ చేసిన పోలీసులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 01)ః కర్ణాటక – తెలంగాణ రాష్ట్ర సరిహద్దు .వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం . ప్రభుత్వ అసైండ్ భూముల్లో ఎర్రరాయి తరలిస్తున్న అక్రమార్కులపై కోరడా ఘూళిపించారు. పెద్దేముల్ మండల పాషాపూర్‌తండా పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ అసైండ్ భూముల్లో అక్రమంగా ఎర్రమట్టి (రాయిలను) తరలిస్తున్న వహణాలపై శుక్రవారం తెల్లవారు జాముల టాస్క్ ఫోర్స్ సీఐ అన్వర్ అధ్వరంలో దాడులు నిర్వహించారు.పట్టుకున్న ఐదు ట్రాక్టర్‌లు, రెండు జేసీబీలను పట్టుకోని పెద్దేముల్ పోలీస్ ష్టేషన్‌కు తరలించడంతో పాటు పలువురు డ్రైవర్‌లపై కేసులు నమోదు చేశారు.సీఐ అన్వర్ కథనం ప్రకారం పెద్దేముల్ మండల పాషాపూర్ తండా, తట్టెపల్లి, అడ్కిచెర్లతో పాటు పలు గ్రామాల పరిసర ప్రాతంలోని అసైండ్ భూములను గత కొన్ని ఏండ్ల క్రితం ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు సాగు చేసుకోని బతుకు దెరవు కోసం పంపిణి చేసింది.

ఆ భూములను రైతులు పంటలు సాగుచేసుకోని, వలసలు వెళ్ల కుండా జీవనం చేసుకోవాలి.అట్టి ప్రభుత్వ భూమిలో కొందరు ఎర్ర మట్టి రాయిని తయారు చేస్తున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాలతో శుక్రవారం దాడులు నిర్వహించామ న్నారు. ప్రభుత్వ మైన్స్, రెవెన్యూ నుండి ఏలాంటి అనుమతులు లేకుండా ఎర్ర మట్టి రాయిని ట్రాక్టర్‌ల ద్వార కర్ణాటక రాష్ట్రంకు తరలిస్తున్నారని అన్నారు.ఇందుల్లో జేసీబీ డ్రైవర్‌లు మన్నెప్రవీన్ , రాథోడ్, ట్రాక్టర్ డ్రైవర్‌లు రాథోడ్ మోహన్ , పెద్దేముల్ రవి, తల్వార్ శరణ్, చించోళి సుభాష్, మూర్తి లపై పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. రెండు జేసీబీలు, ఐదు ట్రాక్టర్‌లు స్వాదీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ తీరును ఎండగట్టాలి : ముదిరాజ్ సంఘం నాయకులు



అమీర్ పేట,మేజర్ న్యూస్: 42 శాతం రిజర్వేషన్ల పేరుతో తెలంగాణలోని బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని సనత్ నగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్,సిర్మని నరేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం బీసీ కులాలకు రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి అందులో ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తోందన్నారు.దీని వల్ల కేవలం 32శాతమే బీసీలకు రిజర్వేషన్లు వస్తాయన్నారు.తద్వారా బీసీ కులాలు నష్టపోతాయన్నారు.ఇప్పటికే కుల అనుబంధ పనులను ముస్లింలు కబ్జా చేస్తున్నారని..ఇప్పుడు రిజర్వేషన్లను కూడా దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించడాన్ని తప్పుబట్టారు.మైనారిటీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ ముస్లింలకు బీసీ రిజర్వేషన్లలో స్థానం కల్పించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.బుజ్జగింపు రాజకీయాల కోసం బీసీలను బలి చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవు పలికారు.కులమే లేని మతంలో రిజర్వేషన్లను ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు.మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకమని తెలియదా అని అడిగారు.కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా అగస్టు 2న బిజెపి ఓబీసీ మోర్చా తలపెట్టిన ఓబీసీ మోర్చా ధర్నాకు మద్ధతును పలికారు.నేడు ధర్నాకు ముదిరాజులు,బీసీ కులాలవారు పెద్ద ఎత్తున హాజరై విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు.తద్వారా బీసీలు రిజర్వేషన్ నష్టపోకుండా గళం విప్పాలని కోరారు.

## జాన్సన్ గ్రామర్ స్కూల్ ఐ.సి.ఎస్.సి.లో ఎన్ సి సి జూనియర్ డివిజన్ యూనిట్ ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అత్యంత ప్రాముఖ్యమైన కార్యక్రమాల్లో జాతీయ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) ఒకటి. ఈ సామాజిక దృక్పథానికి ప్రతినిధిగా కుంట్లూరులోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ఐ.సి.ఎస్.సి. ఓ మైలురాయిని అధిగమించింది. ఈ పాఠశాల 1 (టి) బటాలియన్ ఎన్ సి సి జెడి వింగ్‌లో అధికారికంగా చేరి, ఎన్ సి సి జూనియర్ డివిజన్ యూనిట్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఎన్ సి సి రైజింగ్ సెరమనీ సందడి వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 1 (టి) బటాలియన్ ఎన్ సి సి యొక్క కార్యనిర్వహణ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ కె. ఎస్. పాండియన్, జెడి వింగ్ ప్రారంభోత్సవానికి శుభారంభం చేశారు. యువతలో క్రమశిక్షణ, సేవా దృక్పథం, బాధ్యతా నైతికత వంటి విలువలు నిలదొక్కుకునేందుకు ఎన్ సి సి ఎంతగానో దోహదపడుతుందని ఆయన ప్రసంగంలో ప్రస్తావించారు. "ఎన్ సి సి అనేది కేవలం యూనిఫాం ధరించడం మాత్రమే కాదు. అది వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే ప్రస్థానం. ఇది దేశానికి మనం చేసే ఓ మౌన వాగ్దానం. ఇది నాయకత్వ లక్షణాల్ని, పౌర బాధ్యతల్ని అభివృద్ధి చేసే వేదిక" అని లెఫ్టినెంట్ కర్నల్ పాండియన్ వ్యాఖ్యానించారు. కార్యక్రమం ప్రారంభం ఎన్ సి సి జెండా ఆవిష్కరణతో జరిగింది. ఇది సైనిక శక్తి, బాధ్యత మరియు గౌరవానికి సంకేతంగా నిలిచింది. ఆ తర్వాత జరిగిన కర్టెన్ రైజర్ ప్రదర్శన విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పింది. దృశ్యాలు, వ్యాఖ్యానాలు, సంగీతం మిళితమై దేశభక్తి సందేశాన్ని కళాత్మకంగా పరిచయం చేశాయి. స్కూల్ కౌన్సిల్ సభ్యుల స్వాగత ఉపన్యాసం, ప్రార్థన కార్యక్రమం వాతావరణాన్ని మరింత ఘనతకు చేర్చాయి. జాతీయ గీతంతో ముగిసిన ఈ కార్యక్రమం విద్యార్థుల హృదయాల్లో దేశభక్తి భావనను బలపరచింది. ఈ ప్రారంభం ద్వారా పాఠశాల వారి నిబద్ధత స్పష్టమవుతుంది మొత్తంగా విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో అడుగులు వేస్తున్నది.